జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 16-4-2025 పేజీలు : 10



6 లో..

### భూ భారతి చట్టం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

# ఏటీసీలతో ఉపాధికి భరోసా!



కరీంనగర్: టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) రానున్న విద్యాసంవత్సరం నుంచే అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థులకు తక్షణ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్)లలో ఈ ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ (బాయ్స్), నల్లగొం డ (గర్ల్స్) ఐటీఐలతో పాటు,అనుముల,డిండి, హుజూర్‌నగర్, ఆలేరు, భువనగిరిలోని ఐటీఐలలో వీటిని నిర్మిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఏటీసీలకు సంబంధిం చి ఇప్పటికే భవనాల నిర్మాణాలు దాదాపు పూర్తికాగా, ల్యాబ్‌లు, కంప్యూటర్లు, వర్క్‌షాపులు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, ఇత ర సామగ్రి, బోధనోపకరణాలు, ఇతర పనులు వేగవంతం గా సాగుతున్నాయి. నల్లగొండలోని బాయ్స్ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏటీసీని ఈ నెలలో ప్రారంభించాలని అధికారు లు నిర్ణయించారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను నెలకొల్పుతుండగా, మే నెలాఖరు నాటికి అన్ని ఏటీసీలు సిద్ధమవుతాయని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి వీటిలో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని అధికారు లు చెబుతున్నా రు. ప్రతి ఏటీసీలో ఆరు ఆధునిక కోర్సులను ప్రవేశపెడుతున్నారు. ఈ కోర్సుల్లో శిక్షణ పూర్తయ్యాక టీటీఎల్ సహా అరబ్ దేశాలు, దేశీ య ఐటీ,సాఫ్ట్‌వేర్,హార్డ్‌వేర్ కంపెనీల్లో తక్షణం ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత కూడా ఏటీసీలే తీసుకుంటాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలిక కోర్సుల ద్వారా ఏటా 5,860 మంది, స్వల్పకాలిక కోర్సుల ద్వారా 31,200 మందికి ఈ ఏటీసీల్లో శిక్షణ ఇవ్వనుండగా, ఉమ్మడి జిల్లాలో దీర్ఘకాలిక కోర్సుల ద్వారా ఏటా 854 మందికి, స్వల్పకాలిక కోర్సుల ద్వారా 3,360 మందికి శిక్షణ అందనుంది.



7 లో..

## భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

# కలిసికట్టుగా పనిచేయండి

## రానున్న రోజుల్లో అధికారం బిజెపిదే

ఎమ్మెల్సీలు చిన్నమైల్ అంజిరెడ్డి మల్క కొమురయ్య



సుల్తానాబాద్, ఏప్రిల్15 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవుల కుర్చీల చిచ్చు కొనసాగుతుందని, గడ్డం బ్రదర్స్, కోమటిరెడ్డి బ్రదర్స్, ప్రేమ్ సాగర్ రావు తిరిగి అధికారంలోకి వస్తామో రామో అన్న అనుమానాన్ని నివృత్తి చేస్తూ ఇప్పుడే మంత్రి పదవులు కావాలని కోరుకుంటున్నారని కరీంనగర్ నిజాంబాద్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లు అన్నారు.

మిగతా 5లో...

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

**-నేతకాని సంఘం సీనియర్ నాయకులు కోట లక్ష్మీనారాయణ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 15:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని నేతకాని సంఘం సీనియర్ నాయకులు కోట లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం అరెంద నేతకానీ వాడ యూత్ ఆధ్వర్యంలో శ్రీ బాల విశ్వనాథ స్వామి దేవాలం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట మహేష్, జాడి రామస్వామి, జిమిడి రాజు ,దుర్గం లచ్చయ్య, జాడి ప్రభాకర్, ఉయ్యాల నవీన్ ,జనగామ,



రజినీకాంత్ ,నూకల రాజశేఖర్ ఆకుదారి అర్జున్ , ఆకుదారి సిద్దు ,నూకల బన్ను , నూకల రాజేందర్ ,నూకల తిరుపతి, జాడి రాజయ్య ,గాడేపు బానేష్ ,ఊట్ల అనిల్ సత్యనారాయణ రెడ్డి , తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవలో యువత ముందుండాలి

**కమాండింగ్అధికారి జయంతి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 15:**

: దేశసేవలో యువత ముందుండాలని 95 బెటాలియన్ ఎన్ సిసి కమాండింగ్ అధికారి జయంత్అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని కేంద్రీయ విద్యాలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్లోనివిద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... యువతకు భద్రత బలగాల్లో ఎన్నో అవకాశా ఉన్నాయని, సాహసం, ధైర్యం గల యువతకు త్రివిధ దలాల్లో, పారామిలిటరీ దళాల్లో ఉపాది అవకాశాలు. అనేకం ఉన్నాయని




పేర్కొన్నారుమార్యాన్నిపెంచుకొనిఅవకాశాలనుఅందిపుట్టికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కే వి పాఠశాల ప్రిన్సిపాల్ శోభన్బాబు, ఎన్సిసి ఇంచార్జ్ వకీల్ సింగ్,సీనియర్ అధ్యాపకులు బ్రహ్మయ్య, ఎన్సిసి విద్యార్థులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేయడమే బిజెపి లక్ష్యం

**-ఐఎఫ్టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**




**గోదావరిఖని , ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

కార్మికవర్గాన్ని కట్టుబానిసత్వానికి గురిచేయడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్,బీజేపీ సర్కార్ కుట్ర చేస్తుందని ఐ ఎఫ్ టీ యు జాతీయప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆరోపించారు.మంగళవారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్మిక ట్టాలు,బిజెపి,ఆర్ఎస్ఎస్,మోడీ సర్కార్ ఫాసిస్ట్పాలన కార్మికవర్గానికి,రైతాంగానికి ఇతర పీడిత వర్గాలకు ేశారు.దేశభక్తి,స్వదేశీ,జాతీయత,మేక్ ఇన్ ఇండియా,అచ్చే దిన్,వికసిత్ భారత్ వంటి నినాదాలతో ప్రభుత్వరంగం సహా సహజ వనరులను,దేశ సంపదను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని మండి పడ్డారు.కార్పొరేట్ పెట్టుబడుల రక్షణ,వారి లాభాలు పెంచేందుకు మోడీ వారి ప్రతినిధిగా,సిఈఓ గా పనిచేస్తున్నాడని ఎద్దేవా చేశారు.నాలుగు లేబర్ కోడ్స్ బిల్స్ తేకముందే స్టార్టప్,ఎస్.ఈ.జెడ్, పెద్ద మాల్స్ కి కార్మిక చట్టాల అమలు నుండి మినహాయింపుఇచ్చిందనిఆగ్రహంవ్యక్తం చేశారు.ఇన్ఫోసిస్, ఎల్.అండ్.టి,జిందాల్,ఆదాని,అంబానీ సంస్థలు వారానికి 70 నుండి 90 గంటల పని దినం కోసం తమచైర్మన్లు,సీఈఓ ల ద్వారా మానసిక యుద్ధం సాగిస్తున్నాయని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలుకు విధివిధానాలు రూపొందించాయని, కొన్ని నాన్ బీజేపీ ప్రభుత్వాలు బేషరతుగా అమలుకు నిరాకరిస్తే,మరికొన్ని షరతులతో అమలు చేస్తామనీ చెప్పడంతోవరసగావాయిదా పడుతున్నాయన్నారు.పెట్టుబడిదారీ వర్గాలుఐఏ ఆధారంగా పనిగంటలుపెంచిఅనేకరెట్లునిరుద్యోగాన్ని ఎంచుతాయని,ఒకవైపు లేబర్ కోడ్లు,మరోవైపు ఐ ఏ జతకలిసి దేశాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టుతున్న అన్నారు.ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పర్మనెంట్ కార్మికులకు బదులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్లను కార్మికులుగా కూడా గుర్తించడం లేదని వాపోయారు.లేబర్ కోడ్లు రద్దు చేసి,గత కార్మిక చట్టాలను కొనసాగించాలని,ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్,స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియురాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ.కృష్ణ ,ఎం శ్రీనివాస్,జిల్లా నాయకులుఏ.వెంకన్న,ఈనరేష్,బి.అశోక్,చిలుక శంకర్,ఈ.రామకృష్ణ,ఐ.రాజేష్,గుండేటి,కొండ్ర మొగిలి, ఎడ్ల రవికుమార్,బి.బుచ్చయ్య,బి.కొమురయ్య పాల్గొన్నారు.

# పోషణ పక్ష సంబరాలు నిర్వహణ



**కోనరావుపేట: ఏప్రిల్.15(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ధర్మారం గ్రామంలో %అఱ% అంగన్వాడి కేంద్రంలో ఈనెల 8వ తేదీ నుండి 22 వరకు జరిగే పోషణ పక్షంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ బరువు ఉన్న పిల్లల గురించి పనులకు తెలియజేయడం జరిగింది పోషకాహారం గురించి తల్లులందరికీ అవగాహన కల్పించడం కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లు జొన్నల అరుణ చంద్రకళ వెలిశాల రమాదేవి ఆయాలు వివో సంఘం సిఏ పొన్నం మంగా సీసీ రవి మహిళా సంఘ అధ్యక్షురాలు సంఘ సభ్యులు పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**దూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో ,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు.ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా, ఉపాధి అవకాశాలకైనా విద్యార్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరపున గత తొమ్మిది సంవత్సరాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారని అన్నారు.అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలామంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు.ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులంతా తప్పక హాజరై పరీక్ష రాయాలని సూచించారు. పాస్ అయిన తర్వాత దూరవిద్యలో డిగ్రీలో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు గ్రంథాలయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని విద్యాధికారులను ఆదేశించారు.జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ పదవ తరగతికి 421 మంది, ఇంటర్ కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్ లో చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి
- భూ భారతి చట్టం అమలు పై సంబంధిత అధికారులతో



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 15 :- తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు నూతన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

-హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్15, ( ప్రజాజ్యోతి ):: ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ 25 సంవత్సరాల రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణం లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫిస్ లో హుజురాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. అయితే అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నుంచే అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా చాటిచెప్పాలి అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మించి ప్రజలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కానీ 16 నెలలు గడిచినా ఒక్క హామీ పూర్తిగా అమలవలేదని మండిపడ్డారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాను, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గను అని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.. రైతులకు న్యాయంజరగట్లేదని, రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, 24 గంటల కరెంట్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు. కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడిన రైతులనుఈ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందే రాధిక - శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితర నేతలు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఘోర రోడ్డు ప్రమాదం... డీసీఎం వ్యాన్ ద్విచక్ర వాహనం డీ

-అక్కడికక్కడే ద్విచక్ర వాహనదారుడు మృతి



జమ్మికుంట, ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి ): డీసీఎం వాహనం ఢీకొని ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల పోలీసుల వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పరిధిలోని దుర్గ కాలానికి చెందిన పూరంశెట్టి తిరుపతి (39) పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పై వెళ్తుండగా డిసిఎం వ్యాన్ ప్రమాదవశాత్తు డీ కొని డీసీఎం వాహనం వెనుక టైర్ల ముందు పడడంతో తిరుపతి పైనుండి టైర్లు దూసుకెల్లగా అతని తల పొట్ట భాగాలు పగిలి మెదడు పేగులు కొంత దూరాన ఎగిరి పడిపోయినట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. మృతునికి భార్య సృజనతో పాటు ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారని తెలిపారు.. ఈ ప్రమాదాన్ని చూసిన పట్టణ ప్రజలు దిగ్భ్రాంతి కి గురయ్యారు.. దీంతో పట్టణంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి.

# కళామండలి ఎన్నికలు



కోనరావుపేట: ఏప్రిల్.15(ప్రజాజ్యోతి): మండల శ్రీసీతారామాంజనేయ కళామండలిఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఒదులోఅధ్యక్షునిగా పోగుల రవీందర్ రెడ్డి (కనగర్తి) ఎన్నికయ్యారు.మంగళవారం సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగాపాలకుర్తి ´ంకర్‌గౌడ్ (నిజామాబాద్), ప్రధానకార్యదర్శిగాతాళ్లపెల్లి శంకర్(కొండాపూర్), కోశాధికారిగా యెల్లారెడ్డి(కనగర్తి), ప్రధానసలహాదారునిగా ప్రభాకర్ రెడ్డి(పల్లిమక్తా)కార్యవర్గ సభ్యులుగా బదుగు నర్సింగం(నిజామాబాద్),బడే గంగారాం(కనగర్తి),ఈ ర రవి(నిజామాబాద్) ఎన్నికయ్యారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు బిజెపి నాయకుల వినతి

బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 15:కాల్వ శ్రీరాంపూర్



మండలంలోని ప్రజల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు బిజెపి నాయకులు సోమవారం రోజున వినతి సమస్యలతో కూడిన పత్రాన్ని అందజేశారు.ఇందులో ప్రధానంగా వృద్ధులు రేషన్ షాపులోకి వెళ్లి బియ్యం తీసుకునే పరిస్థితి లేదని డీలర్లు మానవత దృక్పథంతో వారికి ఇంటి వద్ద అందించాలని ఎలాంటి పైరవీలు లేకుండా నిజమైన గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కోజు వెంకటేశ్వర్లు ఎండిరఫీ గీ సా రాజు శివ ఒర్పుల శ్రీనివాస్ గడ్డం అనిల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):కరీంనగర్ నగర పాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డి అనూప్ కుమార్ ఆధ్వర్యం లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జయంతి అపార్ట్మెంట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్ , ఏఎన్ ఎం పులమ్మ , నర్సులు , సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

– అదనపు కలెక్టర్ డి.వేణు

-డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ -15 :** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి



నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసిపి రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో తెలంగాణ వాసుల హత్యపై కేంద్ర మంత్రి ఆరా

ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులకు బండి సంజయ్ ఫోన్

స్వదేశానికి త్వరగా భౌతిక దేహాలను తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి

విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** పాకిస్తానీ చేతిలో దుబాయిలో దారుణంగా హత్యకు గురైన ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఫోన్ చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ప్రేమ్ సాగర్ తోపాటు హత్యకు గురైన నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ మృత దేహాలను వీలైనంత తొందరగా స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్ర మంత్రి ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే విదేశీ వ్యవహారాల మంత్రి కార్యాలయంతో మాట్లాడారు. వెంటనే దుబాయిలో హత్యకు గురైన ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ మృత దేహాలను స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులు సైతం దుబాయి అధికారులతో మాట్లాడారు. వీలైనంత తొందరలో ఆయా మృత దేహాలను స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించారు.

# మా భూములకు పరిహారం ఇవ్వండి

-మల్కపేటలో రైతుల నిరసన

**కోనరావుపేట,ఏప్రిల్. 15(ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండలంలోని మల్కాపేట రిజర్వాయర్ కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 9 లో భాగంగా రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా చెరువులను నింపేందుకు ప్రభుత్వం మిగిలిపోయిన కాల్వ పనులను చేపట్టింది. ఈ క్రమంలో మల్కపేట రైతులు చెరువులో మునిగిపోతున్న తమ భూములకు పరిహారం ఇచ్చి పనులను చేపట్టాలని అప్పటిదాకా పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, డీఈ లు వచ్చి రైతులతో మాట్లాడారు. చెరువు



శిఖం భూములకు పరిహారం ఇవ్వడానికి రూల్ లేదని, ప్రభుత్వం రైతుల మేలుకోసమే చెరువులను నింపాలనే ఉద్దేశంతో కాల్వ పనులు చేపట్టడం జరిగిందని వివరించిన వినకుండా నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీస్ బలగాలు కాలువ వద్దకు చేరుకొని సిఐ, ఎస్సై లు రైతులకు సర్ది చెప్పారు. ఏదైనా ఉంటే కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి సమస్యను పరిష్కరించుకోవాలని ఇలా పనులను ఆపడం సరికాదని, వినకపోతే తమ పని తాము చేసుకుంటామని హెచ్చరించారు. రైతులు కాల్వ వద్దనే ఉండగా అధికారుల సమక్షంలో కాల్వ పనులను సాగుతున్నాయి. ఇక్కడ రైతులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజలను జాగృతం చేయడానికే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్: 15, (ప్రజాజ్యోతి):** రాజ్యాంగాన్ని మార్చాలని



చూస్తున్న కొన్ని శక్తుల కుట్రలను అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి పార్లమెంట్ లో అమిత్ షా మాట్లాడిన మాటలను ఖండిస్తూ మహాత్మా గాంధీ యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేస్తున్నామని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లి లోని గుండు హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర డివిజన్ల మీదుగా రాజీవ్ చౌక్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మొదట పార్టీ పంపించిన ప్రతిజ్ఞ చేసి అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,తాజా మాజీ కార్పొరేటర్లు నడిపెల్లి అశోక్ రావు,భూమాగౌడ్, సరిలా ప్రసాద్,మెండి చంద్రశేఖర్,పిట్టల శ్రీనివాస్,ఆకుల నర్సయ్య,చంద్రిక మీరాజ్,గంట శ్రీనివాస్, యండి అశ్రఫ్,పటేల్ దేవేందర్,బకరాపు శ్రీను,కుమ్మరి ఆంజనేయులు,సాయిరాం,యండి అలీమ్,మసుమ్ ఖాన్,మాచర్ల ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామునికి వైభవంగా చక్రస్నానం


**ఇల్లందకుంట,ఏప్రిల్15( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ



సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం స్వామి వారికి వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి, స్వామి ఆరాధన నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు రామాచార్యులు వంశీధర చార్యులు రాముడు, సీత, లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని మాడవీధులలో ఊరేగించి పల్లకిలో కోనేరు పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ ఈవో సుధాకర్, ధర్మకర్తలు కురిమిండ్ల చిరంజీవి, నారాయణ రెడ్డి, కిషన్ రెడ్డి, రవి కిరణ్, పరమేశ్వర్, బొమ్మ లావణ్య, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మర్రి రామ్ రెడ్డి, నాగరాజు, మల్లేశం, మధుకర్ రెడ్డి తిరుపతి రెడ్డి, కరింగుల రాజేందర్ పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారిని కలిసిన ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ఐకేపీ సెర్ప్



యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం రోజున జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ని, ఎపిడి చరణ్ దాస్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్బంగా ప్రతినిధులు మాట్లాడుతు జిల్లాలో ఐకేపీ సెర్ప్ కార్యక్రమాలు, మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి పథంలో అమలు చేయిస్తూ మహిళ సంఘాల అభివృద్ధి కి పాటు పడటం జరుగుతుందని, ఇలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అదే స్ఫూర్తి తో విజయవంతం చేస్తామని, అలాగే ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మండల, గ్రామ సిబ్బంది తో కలిసి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేర్ఫ్ యూనియన్ అధ్యక్షులు కోల చక్రవర్తి, ఉపాధ్యక్షులు ఆనం శంకర్,ప్రధాన కార్యదర్శి పోతు నరహరి, సహాయ కార్యదర్శి దొంతుల సమత, కోశాధికారి యాచమనేని రమాదేవి, గౌరవ అధ్యక్షులు వోదెల గంగాధర్, సలహాదారులు జిసి. రాజయ్య, ఆర్.చంద్రకళ ఆయా మండలాల ఏపియంలు తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేయండి రానున్న రోజుల్లో అధికారం బిజెపిదే

**-ఎమ్మెల్సీలు చిన్నమైల్ అంజిరెడ్డి మల్క కొమురయ్య**



**సుల్తానాబాద్, ఏప్రిల్15 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవుల కుర్చీల చిచ్చు కొనసాగుతుందని, గడ్డం బ్రదర్స్, కోమటిరెడ్డి బ్రదర్స్, ప్రేమ్ సాగర్ రావు తిరిగి అధికారంలోకి వస్తామో రామో అన్న అనుమానాన్ని నివృత్తి చేస్తూ ఇప్పుడే మంత్రి పదవులు కావాలని కోరుకుంటున్నారని కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లు అన్నారు. మంగళవారం ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన చిన్న మైల్ అంజిరెడ్డి మల్క కొమురయ్య లకు స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి భూభారతి పేరుతో రెవెన్యూ లో నూతన పోర్టల్ ఏర్పాటు చేస్తున్నారని గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్తో పేదల భూములు ధనికులు గుంజుకున్నట్టు, భూభారతి పేరుతో పేదల భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీలుగా గెలిపించేందుకు ఎంత కృషి చేశారో అదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, కార్యకర్తలు నాయకులు ఐక్యతతో కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీ పేరుమీద నాలుగు వందల ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయాలని, అట్టి భూములన్ని సెంట్రల్ యూనివర్సిటీ వే నని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి బిజెపి కార్యకర్త నాయకులను గెలిపించుకునే బాధ్యత ఇద్దరు ఎమ్మెల్సీలుగా మేమే తీసుకుంటామని, ప్రతి ఒకరు పోటీ చేయాలని సూచించారు, కార్యకర్తలు ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉండి పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా కొనసాగుతున్నాయని, ప్రతి కార్యకర్త ధైర్యంగా సంక్షేమ పథకాలపై ప్రజల్ని చైతన్యపరచాలని కోరారు. ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజా సమస్యలు తెలుస్తాయని, బిజెపి కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో నిలువాలని మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. భారీ మెజార్టీతో ఎమ్మెల్సీలుగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగయ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీలుగా ఘనవిజయం సాధించిన చిన్న మైల్ అంజిరెడ్డి మల్క కొమురయ్యలు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలుగా ఘన విజయం సాధించిన చిన్న మైల్ అంజిరెడ్డిని మల్క కొమురయాలను బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు బిజెపి జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ త దితరులు గజమాలతో ఘనంగా సత్కరించి మెమొంటోల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గా పోటీచేసిన గోమాస శ్రీనివాస్, కందుల సంధ్యారాణి, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి చౌదరి మహేందర్ యాదవ్, మండల బిజెపి అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, గజ బింకర్ పవన్, కామని రాజేంద్రప్రసాద్, లంకశంకర్,వనజ, ఎల్లంకి రాజు, సలిగంటి కొమురయ్య, ఎనగందుల ఎల్లయ్య, ఉషణ అన్వేష్,తో పాటు బిజెపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో మంత్రి విఫలం

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శ**



**రామగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో మంథని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో మంత్రి శ్రీధర్ బాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మండిపడ్డారు. రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలో తెలంగాణ చౌక్ వద్ద అసంపూర్తంగా ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన, పలు అంశాలపై ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి–కాటారం వరకు రూ.300 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. వాటిలో సుమారు 70–80 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన భాగాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీలు వంటి పనులు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా తెలంగాణ చౌక్ వద్ద రహదారి పనులు చాలా కాలంగా కొనసాగుతున్నవ్పటికీ పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖాధికారులు బిల్లులు రాకపోవడంతో పనులు ఆగిపోయాయని చెబుతున్నారని పేర్కొన్న మధూకర్, కనీసం బిల్లుల వ్యవహారం సరిచేసి పనులు పూర్తి చేయించలేకపోతే అది మంత్రి హోదాకు అవమానమని ఎద్దేవా చేశారు. ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తూ అభివృద్ధిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, విదేశీ పర్యటనలు, బుల్లెట్ ప్రూఫ్ కార్లలో తిరుగడం కాకుండా ప్రజల సమస్యలను స్వయంగా 16 నెలలుగా అభివృద్ధి పనుల్లో కనీస పురోగతి లేదని, ఓడేడ్ బ్రిడ్జి పనులు పట్టించుకోకుండా వదిలేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల సమయంలో నోట్ల సంచులతో ఓట్లు దండుకోవడం కాకుండా ప్రజల మద్దతును అభివృద్ధితో సంపాదించుకోవాలని హితవు పలికారు. మంథని ప్రజలు గత నాలుగు దశాబ్దాలుగా అధికారాన్ని కట్టబెట్టిన విషయాన్ని గుర్తించి ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం రావడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని, రామగిరి మండల ప్రజల చైతన్యం నుంచే ఆ మార్పు మొదలుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి. సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుశంకేశి.రవీందర్,టౌన్అధ్యక్షుడు –పరబోయిన.భాస్కర్, మాజీ సర్పంచ్ కొండవెన.ఓదెలు యాదవ్, నాయకులు మేదరబోయిన.కుమార్ యాదవ్, అల్లం.తిరుపతి, బుర్ర.శంకర్ గౌడ్, వేగోలపు.మల్లయ్య గౌడ్, రొడ్డ.శ్రీనివాస్, మెడగోని.రాజయ్య గౌడ్, బుద్దె.ఉదయ్, దామెర.శ్రీనివాస్, గొర్రె.రవి, కలవెన.సదానందం తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో మృతి

**కొనరావుపేట: ఏప్రిల్.15(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పల్లిమక్త గ్రామంలో చిద్రవేణి అంజయ్య (43) ఈరోజు సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందదు ఇంటి పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు మృతునికి భార్య లక్ష్మి ( 39) కుమారుడు కిషన్ (28) ఉన్నారు.

# ఈ నెల 21నుంచి 23 వరకు రేణుక ఎల్లమ్మ జాతర

**గౌడ సంక్షేమ సంఘం నాయకులు మేరుగు,వంగ**




**గోదావరిఖని , ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** ఎల్లమ్మ దేవాలయంలో ఈనెల 20,21, 22,23 నుంచి నాలుగు రోజులపాటు ఎల్లమ్మ బోనాల జాతర భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు గౌడ సంక్షేమ సంఘం నాయకులు హనుమంతు గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గౌడ జాతి ప్రతిష్ఠతను చాటిచెప్పుతూ ఈనెల 22న ఇంటికో బోనంతో గౌడ కులస్తులంతా రేణుక ఎల్లమ్మ బోనాల్లో పాల్గొనాలనీ గోదావరిఖని గౌడ సంఘం నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఇటీవల నూతనంగా నిర్మించిన గౌడ కులస్తుల కులదైవం రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.20న ఉదయం 7 గంటలకు పోచమ్మ బోనాలు,21న పుట్టమన్ను,పుట్టకు పాలుపోయడం కార్యక్రమం ఉంటుందని,22న సాయంత్రం 5 గంటలకు రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమం ఉంటుందని,బోనాల జాతరకు గౌడ కుల మహిళలు బోనాలతో తమ తమ ఏరియాల నుండి తరలివచ్చి చౌరస్తాలో,రాజేష్ థియేటర్ వద్ద కలుసుకునేలా గౌడ శెట్టి,పంబాల వారితో పట్నాలు,డీజే,మహిళా డప్పు కళాకారులతో ఎల్లమ్మ దేవాలయం వరకు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లనున్నట్లు వెల్లడించారు.గౌడ కులస్తుల కీర్తిని చాటిచెప్పేలా చౌరస్తాలో గౌడశెట్టి వారితో వినూత్న ఆటలు ఉంటాయని తెలిపారు.రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మూడు రోజులపాటు ఒగ్గుకథ,22న ఆలయంలో జమదగ్ని ఎల్లమ్మ కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.విలేకరుల ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు బాలసాని స్వామి గౌడ్,పొన్నం విజయ్ కుమార్,మండ రమేష్,సిరిశెట్టి తిరుపతి,బిండె నాగభూషణం,మూల అశోక్,గోవగాని మల్లయ్య,పొన్నం అంజయ్య,పైడి పల్లి రామ్మూర్తి,ఎం.సురేందర్,నేరెళ్లభూమయ్య,కృష్ణ,తిరుపతి,సత్తయ్య,శ్రీను,ప్రవీణ్, దేవేందర్,తిరుపతి,ఆకాష్ పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది
# ప్రమాదాల నివారణపై పలు విన్యాసాలు



**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్, పాత బస్టాండ్లో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణ పై పలు విన్యాసాలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కర ప్రతాలను పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అగ్నిమాపక అధికారి ఏ కృష్ణకాంత్, ఎల్ ఎఫ్ కే రవీందర్, ఆపరేటర్స్ ఏ మల్లేశం, బి వెంకటేశ్వర్లు, ఏ శంకరయ్య, ఫైర్ మాన్లు పి సంతోష్ ఏం కార్తీ, జి శ్రీనివాస్ ఎండి హాకీమ్ లు పాల్గొన్నారు.

# సన్నం బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ విశ్వావసు నామ నూతన సంవత్సరంలో దేశంలో మొదటిసారిగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేయడం శుభపరిణామం.సన్న బియ్యం పంపిణీ తో దళారీ వ్యవస్థ కనుమరుగు అయింది.గుజరాత్ రాష్ట్రంలో బియ్యం రీసైక్లింగ్ అవుతున్నాయి.నవ భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ జయంతినీ పురస్కరించు కొని నూతన అధ్యాయం ప్రారంభం అయింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాజమాన్య హక్కులు హరించబడ్డాయి.భూ యజమాని హక్కులు మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కల్పించలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ధరణి తో కలుగుతున్న ఇబ్బందులు తొలగించి, ధరణి రద్దు చేసి యాజమాన్య హక్కుల కల్పన పై హామీ ఇచ్చామన్నారు. భూములు వివరాలు ఎవరైనా చుసుకునేల భూ భారతి చట్టం తో పారదర్శకత భూ సమస్యలు పరిష్కరించుకునేలా దరఖాస్తు చేసుకోవచ్చు.ఆర్డిఓ, కలెక్టర్ కు ఫిర్యాదు చేసీ అవకాశం కల్పించింది.మ్యుటేషన్ లో కూడా వివాదాలకు తావులేకుండా భూ భారతి రూపొందించారు.దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ అమలు అవుతోంది.గతంలో సీఎం జగన్ మోహన్ కూడా ఆంధ్రా ప్రదేశ్ లో భూ సమస్యల పరిష్కారం కోసం చట్టాన్నీ రూపొందించారు.రైతాంగానానికి ఆత్మ బంధువు.గ్రామ స్థాయిలో ప్రభుత్వం అంటేనే రెవెన్యూగత ప్రభుత్వానికి ఏం కోపమో ఏమో గానీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను కనుమరుగు చేశారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారీ తిరిగి పునః ప్రారంభించడం తో సమస్యలకు పరిష్కారం కోసంరూపొందించడంనూతన అధ్యాయం మొదలయింది.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ ను ఒక హక్కుగా కల్పించారు.సుప్రీం కోర్టు ఉత్తర్వుల తదుపరి మొదటి సారి తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది.సామాజిక ,ఆర్థిక వేనకబాటు తనాన్ని పరిగణలోకి తీసుకొని బలహీన వర్గాలు, మైనార్టీలకు 29శాతం రిజర్వేషన్ అమలుతోపాటు కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు హై కోర్టు ఉత్తర్వుల తో డెడికేషన్ కమిషన్ సర్వే చేపట్టి 56 శాతం ఉన్నట్లుగా నిర్ధారించారు.అన్ని రాజకీయ పార్టీలు బలహీన వర్గాలకు ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేశారు.ప్రభుత్వంతో పాటు వివిధ రాజకీయ పార్టీలు కూడా బాధ్యతగా భావించాలి.కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వెనకబాటు తనాన్ని పరిగణనలోకి తీసుకొని రిజర్వేషన్ లేని కులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించి, అమలు చేస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి.పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో ఆర్డినెన్స్ జారీ చేసి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి 9 వ షెడ్యూల్ లో చేర్చాలి అని ఆకాంక్షిస్తున్న.ప్రధానమంత్రి మోడీ చొరవ తీసుకొని రిజర్వేషన్ బిల్లు ఆమోదింపచేయాలి.పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోందని విలేకరులు అడిగిన ప్రశ్నకు జీవన్ రెడ్డి స్పందిస్తూ.నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేసిన.పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న.దశాబ్దకాలం ఒంటరిగా పోరాటం చేసిన.2014 లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసిన.2019 లో దశాబ్ద కాలం శాసన మండలి లో ఏకైక కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా బీ ఆర్ ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేశారు.పార్టీ లో నా సీనియారిటీ కి స్థానం ఏమిటి అనే భావన నాలోనూ ఉంది.పార్టీ మారుతనని ఎలా అనుకుంటున్నారని విలేకరులకు జీవన్ రెడ్డి ఎదురు ప్రశ్న వేశారు.

# భూ భారతి చట్టం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి**

**భూ భారతి చట్టం అమలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇక నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు.వాటికీ సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులు,ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మన జగిత్యాల జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు,తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**- బ్లాక్ స్పాట్ లపై అధికారుల పరిశీలన**



**రామగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని కల్వచర్ల శివారు నుండి రామయ్యపల్లి వరకు ప్రధాన రహదారిపై గత కొంతకాలంగా తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించేందుకు రామగిరి ఎస్ఐ చంద్రకుమార్, రోడ్లు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ (%ూజుజు%) సాయి తేజ మంగళవారం సమీక్షించారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను దగ్గరగా పరిశీలించి, రహదారిలో ఉన్న ఇంజనీరింగ్ లోపాలు, మలుపులు, విపరీత వేగంతో వాహనాలు నడిపే ప్రవర్తన, రహదారి పక్కన సరైన సూచిక బోర్డుల లేకపోవడం వంటి అంశాలను గుర్తించారు. ఈ లోపాలను అధిగమించేందుకు తగిన ఇంజనీరింగ్ పరిష్కారాలు, భద్రతా చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ, "వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలనీ, మద్యం సేవించి వాహనం నడిపే ప్రయత్నాలు ప్రమాదకరమే కాకుండా, ఇతరుల ప్రాణాలకూ హానికరంగా మారుతున్నాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. ప్రభుత్వ శాఖలు, పోలీసు అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే రహదారి ప్రమాదాలను నివారించగలమని ఆయన తెలిపారు. ఈ పరిశీలనతోపాటు రహదారి భద్రతను మెరుగుపరచేందుకు అవసరమైన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

# మున్సిపల్ కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**జమ్మికుంట, ఏప్రిల్15( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలను తూతూమంత్రంగా కమిషనర్ ఆయాజ్ నిర్వహించారని బిజెపి నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు బీజేపీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేసుకలు అరగంటలో ముగించడం, అక్కడికి బిజెపి పార్టీ నాయకులు రాగానే ప్రోగ్రాం ముగిసింది అని మున్సిపల్ కమిషనర్ వెళుంటే బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్ ప్రశ్నించగా కమిషనర్ ఆయాజ్ మీరు మమ్మల్ని రిక్వెస్ట్ చేసుకోవాలి బై, ఏ ఉకో అంటూ అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని మేము అవమానకరంగా భావిస్తున్నాము అని అన్నారు..దళిత నాయకులు అంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని, ఇప్పటికైనా మీరు మాట్లాడినా మాటలు రెండు రోజుల్లో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల కరీంనగర్ కలెక్టర్ కి, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, ఆయన అధికార పార్టీకి ఒక విధంగా ఇతర పార్టీలను మరోరకంగా చూడటం మానుకోవాలని, మున్సిపల్ ఆఫీస్ లో రెండు రోజుల క్రితం రెండు మేకలు కోసి విందు ఏర్పాటు చేయడం ఏంటని, ఆ నిధులు ఎక్కడినుంచి ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, మోతే స్వామి, ఇటుకాల స్వరూప, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, కొమ్ము అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, కురిమిండ్ల అశోక్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, కనుమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## బాలవికాస స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**వ్యవసాయ మార్కెట్**
**కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం**

**జమ్మికుంట, ఏప్రిల్15( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో అంబాల సుమలత - శ్రీనివాస్ దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమంలో భాగంగా మడిపల్లి గ్రామ ప్రజలతో పాటు ఆ ఊరు మీదిగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజల దాహార్తి తీర్చేందుకు బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ మహిళలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇలాంటి సేవ భావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.. ఈ వేసవి సీజన్ లో గ్రామ గ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.. అనంతరం బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన దాత అంబాల సుమలత -శ్రీనివాస్ లను శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు నేరెళ్ల రాజమల్లు గౌడ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, తాళ్లపల్లి అంజి, బాల వికాస వికాస స్వచ్ఛంద సేవ సంస్థ కోఆర్డినేటర్స్ అగ్గి స్వాతి, మహమ్మద్ ఆసియా బాలవికాస మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీరప్ప ఉత్సవాలు

**కొనరావుపేట ఏప్రిల్.15(ప్రజా జ్యోతి):** మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కమరాతి కళ్యాణ మహోత్సవము లో భాగంగా మంగళవారము జోగు కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన కురుమ సభ్యులు బీరప్ప స్వామిని దర్శించుకోవడం జరిగింది. బీరప్ప ఉత్సవాలు గురువారము పోచమ్మ బోనాలతో ప్రారంభమై చివరిగా జిస్టి కొమ్ము తో ముగింపు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘంఅధ్యక్షులు ఏనుగుల కనకయ్య, బోయిన్పల్లి మాజీ సర్పంచ్ సంబు లచ్చయ్య, చందుర్తి మండలం మాజీ జడ్పిటిసి నాగం కుమార్, బిర్లా పూజారి వీర్నమల్లు, కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ నాగండ్ల భూమేష్, రుద్రంగి మార్కెట్ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, వేములవాడ పట్టణ అధ్యక్షులు గుంటి కనకయ్య, ఉపాధ్యక్షులు ఏనుగుల కృష్ణ, అమరగొండ కిషన్, చిమ్మల మల్లేశం, వేముండ్ల రమేష్, ఏనుగుల శ్రీనివాస్, మ్యాకల గణేష్, ముద్దల్ల పరుశురాములు, శివాల భక్తర్, నిమ్మపల్లి కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని పోస్ట్ ఆఫీస్ సిబ్బంది

**చొప్పదండి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం 1. 30 గంటలకే కార్యాలయం మూసివేసి వెళుతున్నారని, దీంతో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కొన్ని పోస్ట్ ఆఫీస్ పథకాలకు ఆకర్షితులై ఆఫీస్ కు వస్తున్న ఖాతాదారుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. దీంతో ఖాతాదారులకు విస్తృత సేవలు అందించేందుకు బదులు మధ్యాహ్నమే కార్యాలయం బంద్ చేసి వెళ్తుండడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సమయపాలన పాటించేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## చేపల మార్కెట్ కి స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి

**-ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పింగిలి రాకేశ్**

**జమ్మికుంట, ఏప్రిల్15 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో చేపలు అమ్ముకోవడానికి స్థలాన్ని కేటాయించాలని ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పింగిలి రాకేశ్ మున్సిపల్ కమిషనర్ అయాజ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పింగలి రాకేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న రోడ్డుపై ఫుట్ పాత్ పైమత్స్యకారులు అష్టకష్టాలు పడి చేపలను అమ్ముతున్నారన్నారు. అక్కడ ఎలాంటి వసతులు లేకపోవడంతో అమ్ముకునే చాపలు కూడా త్వరగా చనిపోతున్నాయని దీంతో మత్స్యకారులకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోడ్డు మార్గంలో వెళేప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతుందని వీటిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా పాత మార్కెట్ లోని రూములలో కొన్ని మత్స్య కారులకు కేటాయించి జీవనభృతికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ పార్టీ రైతు బంధువు

**- హామీలను మేము పక్కాగా అమలు చేస్తున్నాం- నాగేపల్లి ఐకేపీ సెంటర్‌ను పరిశీలన**
**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

**రామగిరి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ రైతు బంధువు అనీ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ట తిరుపతి యాదవ్ అన్నారు. మండలంలోని నాగేపల్లి గ్రామ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన కమన్‌పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ధాన్యం మద్దతు ధరపై అదనంగా రూ. 500 బోనస్ ను అందజేస్తున్నదని గుర్తు చేశారు. "రైతులకు న్యాయం జరిగే విధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లా సారాధ్యంలో భూభారతి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డు బాపన్న, మాజీ సర్పంచ్‌లు ఎల్లె రామ్మూర్తి, తీగల సమ్మయ్య, ఎరుకల బాపురావు, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు గొర్రె నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.




## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**-ట్రాఫిక్ సీఐ కరీముల్ల ఖాన్**




**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 15,ప్రజాజ్యోతి:** రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని కరీంనగర్ ట్రాఫిక్ సీఐ కరీముల్ల ఖాన్ సూచించారు,మంగళవారం నగరంలోని ముఖ్య ప్రాంతమైన డీజే కార్నర్ వద్ద ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌ను నిర్వహించారు,ఈ సందర్భంగా సిఐ కరీముల్ల ఖాన్ మాట్లాడుతూపోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి పర్యవేక్షణలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌ను నిర్వహించినట్టు తెలిపారు,ఈ తనిఖీల్లో రాంగ్ రూట్ లో ప్రయాణిస్తున్న 33 వాహనాలను గుర్తించి సంబంధిత వాహనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకొని జరిమానాలు విధించినట్లు తెలిపారు,ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ సీఐ పర్వ రమేష్,ఎస్ఐ ప్రమోద్ రెడ్డి,ఆర్ఎస్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా అంతరాయం

**కోనరావుపేట: ఏప్రిల్.15(ప్రజా జ్యోతి):**
మండలంలోని సుద్దాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. రేపు అనగా తేదీ 16- 4- 2025 రోజున 11కెవి లైను మెంటనెన్స్ కారణంగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పల్లిమక్త గ్రామంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలదని కావున వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.

# పైలట్ గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):**
జిల్లాలోని అన్ని మండలాల్లో పైలట్ గా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో కొంత మందికి ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ జాబితా తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో మంజూరైన అన్ని ఇండ్లకు త్వరితగతిన 100 శాతం మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లెవెల్ వరకు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భగిని నివేదిత ఆవాసంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మోక్షిత్ రాజ్

**రాయికల్ మండల, అల్లీపూర్ గ్రామం, ఏప్రిల్15 ( ప్రజా జ్యోతి):**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన గోగికర్ కిషోర్- సింధుజ దంపతుల గార్ల, కుమారుడు మోక్షిత్ రాజ్ పుట్టినరోజు సందర్భంగాఅనుముల్ల రాజ్ కుమార్ సూచన మేరకు జగిత్యాల్ లో వాణినగర్ లో భగిని నివేదిత ఆవాసంలో జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థినీల చేత మోక్షిత్ రాజ్ కి శతమానం భవతి ఆశీర్వాదం అందించడం జరిగింది. తదనంతరం గోగికర్ కిషోర్- సింధుజ దంపతుల ఆధ్వర్యంలో భగిని నివేదిత ఆవాసంలో నిరుపేద విద్యార్థినులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గోగికర్ కిషోర్- సింధుజ దంపతులు మాట్లాడుతూ మా కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం వల్ల చాలా సంతోషం అనిపించింది ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా నిరుపేదలకు తోచినంతగా సహాయం చేయాలని మెసేజ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గోగికర్ కిషోర్- సింధుజ దంపతులు, శారద (నానమ్మ) హరీష్ (బాబాయ్), అనుముల్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య.**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి):**
ఈనెల 21,22వ తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జరుగు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సమ్మయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మంది భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్నారని,వీరందరికీ సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి పోరాటాలు చేసిందని ఆ పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు.డి.ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని,అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ పనుల్లో ఒక్క శాతం సెస్ వసూల్ చేసి నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని రూపొందించడం జరిగిందని సమ్మయ్య అన్నారు.2009 లో ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, రాష్ట్రాల పునర్విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందని ఈ బోర్డు లో 18 లక్షల సభ్యత్వం నమోదు అయిందని, సెక్స్ ద్వారా బోర్డుకు 25 వందల కోట్ల రూపాయలు సమకూర్చబడుతాయని అన్నారు.ప్రస్తుతం ఉన్న చట్టాన్ని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో తీసుకురావాలని, గుర్తింపు కార్డుల రెన్యువల్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా, సాధారణ మరణాలకు 5 లక్షల రూపాయలు, పని వేళల్లో అంగవైకల్యం కలిగితే 6 లక్షల రూపాయలు, కార్మికుల కుటుంబాల పిల్లలకు పెళ్లిళ్ల కోసం 50 వేల రూపాయలు, ప్రసవాలకు 50 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు 57 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రాష్ట్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఒకే విధమైనటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాలను సమ్మయ్య డిమాండ్ చేశారు.బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల వల్ల ఇక్కడి కూలీలకు పని దొరకకుండా పోతుందని, ఇక్కడి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఈనెల 21,22న శంషాబాద్ లో జరుగు బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి యూసుఫ్ , బాలరాజ్ ,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గన్నవరం రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని సమ్మయ్య తెలిపారు.వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ నాయకులు కన్నం సదానందం,అనిశెట్టి చంద్రయ్య,జంగం కొమురయ్య, పూదరి ఓదయ్య, ఎండి ఖాజాపాషా,గోదారి లక్ష్మణ్,గడ్డి ఐలయ్య,గుండవేని ప్రవీణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు డీఈవో కార్యాలయం అటెండర్ మృతి

**కరీంనగర్క్రైం,ఏప్రిల్ 15,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ డీఈవో కార్యాలయంలో అటెండర్గావిధులునిర్వహిస్తున్నగడప రవీందర్(58) ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడి మృతి చెందాడు.వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం కట్టరాంపూర్ కు చెందిన గడప రవీందర్ కరీంనగర్ డీఈవో కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తూ అలాగే రాత్రి సమయంలో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు,మంగళవారం మధ్యాహ్నం బిల్డింగ్ పై ఆరేసిన బట్టలను తీస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి బిల్డింగ్ పై నుండి కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు,మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు,

# రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

**అదనపు కలెక్టర్ డి.వేణు-అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు**

**సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ -15:-**



రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని అదనపు కలెక్టర్ డి.వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని లోని తిలక్ నగర్ లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని 4 రేషన్ షాపులను రామగుండం సివిల్ సప్లై ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ చేసి చెక్ చేయడం జరిగిందని, ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ధ్రువీకరించామని అన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాధ్యాలలో ప్రచారం చేస్తున్నందుకు గాను సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేశామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ ఫిర్యాదు మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీసులు సామాజిక మాధ్యమంలో తప్పు ప్రచారం చేసే వారిపై ఐటి యాక్ట్ సెక్షన్ 67 డి, బిఎన్ఎస్ సెక్షన్ 353(1)(బి), 352 %తీ/షీ% 3(5) కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీ చేశారని అన్నారు. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.